నమస్తే తెలంగాణ
సూర్యాపేట

5 | నల్లగొండ, ఆదివారం 26 మే 2024 | SURYAPET

సూర్యాపేటలోని సువెన్ ఫార్మా కంపెనీలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, పక్కన మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ట్రైకార్ మాజీ చైర్మన్ రామచందర్‌నాయక్

ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

- కాంగ్రెస్, బీజేపీని నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్/బొడ్రాయి బజార్, మే 25 : విద్యావంతుడు, పట్ట భద్రుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించ గల బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించా లని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో, సువెన్ ఫార్మా స్యూటి కల్ కంపెనీలో ఉద్యోగులు, సిబ్బందిని కలిసి రాకేశ్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్య ర్థించారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలన్నా, యువతకు ఉద్యో గాలు రావాలన్నా, నిరుద్యోగ భృతి అమలు కావాలన్నా ప్రశ్నించే గొంతుక మండలిలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరోసారి కాంగ్రెస్, బీజేపీ మాయమాటలకు మోసపోవద్దని సూచించారు. ఆయన వెంట మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరు మాళ్ల అన్నపూర్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, ట్రైకార్ మాజీ చైర్మన్ రామ చందర్‌నాయక్, నాయకులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, తాహేర్‌పాషా, రమేశ్, భరత్ ఉన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం చేయాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరిచందన

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన

నీలగిరి, మే 25 : ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన అధికా రులను ఆదేశించారు. శనివారం తన చాంబర్ నుంచి నియోజకవర్గ పరిధిలోని 12 జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోలింగ్ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్ ద్వారానే ఓటర్లు ఓటు వేసేలా చూడాల న్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను క్లోజ్ కంటైనర్‌లో నల్లగొండకు పంపించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు తీసుకొచ్చే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడిం చారు. పోలింగ్ ముగిసిన తర్వాత అర్ధరాత్రి వరకు నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చేలా చూడాలని, మరుసటి రోజు ఉదయం 5 గం టలకు వాటిని స్ట్రాంగ్ రూమ్‌లో సీల్ చేసే విధంగా సహకరించాలని కోరారు. అనంతరం అనిశెట్టి దుప్పలపల్లిలో బ్యాలెట్ పేపర్లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, టి.పూర్ణ చంద్ర, డీఆర్ఓ రాజ్యలక్ష్మి, ఎమ్మెల్సీ ఎన్ని కల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రచారానికి తెర

ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- ఇక పోల్ మేనేజ్‌మెంట్‌పైనే అందరి దృష్టి
- చివరి రోజు ర్యాలీలు, మీటింగులతో సందడి
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి సక్సెస్
- అన్ని వర్గాల్లోనూ మంచి ఆదరణ
- గెలుపుపై పూర్తి విశ్వాసంతో గులాబీ శ్రేణులు

నల్లగొండ ప్రతినిధి, మే 25 (నమస్తే తెలంగాణ) : వరంగల్ – ఖమ్మం – నల్లగొండ శాసనమండలి పట్ట భద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారానికి శని వారం సాయంత్రం తెరపడింది. పోలింగ్ ముగిసే సమాయానికి 48గంటల ముందు నుంచే ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదు. దీంతో శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి అన్ని రకాల ప్రచారాలకు బ్రేక్ పడినట్టయింది. అయితే.. చివరి రోజు కూడా అభ్యర్థులు క్షణం తీరిక లేకుండా ప్రచా రంలో మునిగితేలారు. కొందరు ఆత్మీయ సమావే శాలు ఏర్పాటు చేయగా.. మరికొందరు ర్యాలీలు, సభలు నిర్వహించారు. కాగా, ప్రచారం ప్రారంభం నుంచి రోజురోజుకూ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకే శ్‌రెడ్డికి మద్దతు అంతకంతకూ పెరుగుతూ వచ్చింది. తమ ప్రచారంలో అన్ని వర్గాల నుంచి లభించిన ఆద రణతో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుపై ఆ పార్టీ శ్రేణులు పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు.

శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికలు తుది అంకానికి చేరుకున్నాయి. ప్రచారానికి గడువు ముగియడంతో ఇక అందరి దృష్టి పోలింగ్‌పై పడింది. రేపు ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. అంతకుముందే పోలింగ్ ఏజెంట్ల నియామకాలను అభ్యర్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ నెల ఆరంభం నుంచి అభ్యర్థులంతా వారివారి పరిమితుల్లో ప్రచారం సాగించారు. వీలై నంత మంది ఎక్కువ ఓటర్లను కలిసే ప్రయత్నాలు చేశారు. అయితే.. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రె డ్డికి పార్టీ యావత్తు అండగా నిలువడంతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ అధినేత కేసీఆర్ తమ పార్టీ అభ్యర్థిగా రాకేశ్‌రెడ్డిని ప్రకటించడంతోనే సగం సక్సెస్ అయినట్లుగా మంచి ఆదరణ మొదలైంది. ఇతర అభ్యర్థులతో పోలిస్తే బీఆర్ఎస్ అభ్యర్థి అన్ని అంశా ల్లోనూ మెరుగైన, ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిగా ప్రాచుర్యం పొందారు. అదే రీతిలో ప్రచారంలోనూ దూసుకెళ్లారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో నియోజకవర్గ మంతా చుట్టివచ్చే ప్రయత్నం చేశారు. ఇక ఉమ్మడి జిల్లా పరిధిలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల సహకారంతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాకేశ్ రెడ్డి ప్రచారం సాగింది. పార్టీ శ్రేణులు కూడా క్షేత్రస్థా యిలో ప్రతి ఓటర్‌ను కలిశారు. దీనికితోడు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని అనేక ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలను కలువగా మంచి స్పందన లభించి నట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి. ప్రచారం చివర దశకు చేరుకుంటున్నా కొద్దీ ఇలాంటి మద్దతు భారీగా పెరి గింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లోని పట్టభద్రులు కాంగ్రెస్ పాలనలోని కరెంటు కోతలు, రైతుబంధు దగా, రుణ మాఫీ హామీ మోసం, మెగా డీఎస్సీ అడ్రస్ లేకపోవడం వంటి వాటిపై పునరాలోచనలో పడ్డట్లు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. వీటిన్నింటికీ తోడుగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ వ్యక్తిగత వ్యవహారశైలి, వివాదాస్పద వైఖరి వల్ల కాంగ్రెస్ పట్ల తీవ్ర విముఖతతో ఉన్నట్లు అర్థమవుతు న్నది. మొత్తం ఈ ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు బరిలో నిలువగా.. బీజేపీతోపాటు ఇతర స్వతంత్ర అభ్యర్థులు ఎక్కువగా సోషల్ మీడియా ప్రచారానికే పరిమితమయ్యారు.

నేడు పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది

ఆదివారం ఉదయం నుంచే పోలింగ్ ప్రక్రియ మొదల వుతుంది. నియోజకవర్గం పరిధిలో 12 జిల్లాలు ఉండగా జిల్లాకో డిస్ట్రిబ్యూటరీ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి ఆ జిల్లా పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది సామగ్రిని తీసుకుని బయల్దేరుతారు. ఆదివారం సాయంత్రానికి తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారు. పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక రూట్లుగా విభ జించి వాహనాలను ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రికే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది సోమవారం ఉదయం 6గంటలకే సిద్ధంగా ఉండనున్నారు. ఉదయం 8నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగనుంది. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను తిరిగి ముందుగా అన్ని జిల్లా కేంద్రాల్లోని డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలకు తీసుకొస్తారు. అక్కడి నుంచి భారీ బందోబస్తు మధ్య అన్ని జిల్లా కేంద్రాల నుంచి నల్లగొండలోని స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలించి భద్రపరుస్తారు. వచ్చే నెల 5న ఓట్ల లెక్కింపు జరుగనుంది. రిటర్నింగ్ అధికారి దాసరి హరిచం దన పోలింగ్ ఏర్పాట్లను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ ఎప్పటి కప్పుడు యంత్రాంగాన్ని ముందుకు నడిపిస్తున్నారు. అభ్య ర్థుల సంఖ్య 52 ఉండడంతో అందుకు అనుగుణంగా బ్యాలెట్ బాక్సులను, బ్యాలెట్ పేపర్లను, ఇతర సామగ్రిని ఇప్పటికే ఆయా జిల్లా కేంద్రాలకు చేరవేశారు.

నిరుద్యోగ పోరాట యోధుడు
ఉద్యోగుల తరపున ప్రశ్నించే గొంతుక
అశోక్ సార్‌ని గెలిపిద్దాం

ఈ నెల 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్గొండ
పట్టభద్రుల ఎన్నికల్లో నిరుద్యోగ ఉద్యమ గొంతుక
అశోక్ కుమార్ సార్ సీరియల్ నెం.18 పై

క్రమ సంఖ్య 18

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి
గెలిపించగలరని మనవి

వరంగల్ - ఖమ్మం - నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక
నమూనా బ్యాలెట్

క్రమసం	అభ్యర్థి	పార్టీ	ప్రాధాన్యత సంఖ్య
1			
2			
3			
18	అశోక్ కుమార్ పాలకూరి (అశోక్ సార్)	స్వతంత్ర అభ్యర్థి	1



నిరుద్యోగ పట్టభద్రులు - తెలంగాణ రాష్ట్రం

KL (DEEMED TO BE UNIVERSITY) vijayawada
KLH (DEEMED TO BE UNIVERSITY) Hyderabad

#WeAreFutureReady

NAAC A++ ACCREDITED BY GRADE | RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD | 44 YEARS OF EDUCATIONAL LEADERSHIP 2023 | nirf 28 AMONG ALL UNIVERSITIES

KONERU LAKSHMAIAH EDUCATION FOUNDATION (DEEMED TO BE UNIVERSITY)

INDIA'S NO.1 CHOICE FOR CAREER ORIENTED EDUCATION
(PLACEMENTS & HIGHER STUDIES)

4 students of Vijayawada campus & 3 students of Hyderabad Campus are placed with

₹51 LAKH PER ANNUM

4000+ STUDENTS PLACED IN 400+ COMPANIES WITH A PACKAGE OF 12-51 LAKH

SUCCESSFULLY PLACED ALL ELIGIBLE & REGISTERED STUDENTS IN 2023-24 ACADEMIC YEAR

PLACEMENT STATISTICS 2023-24

50.57CTC HIGHEST PAY PACKAGE
8.4LPA AVERAGE PAY PACKAGE
1600+ Super Dream & Dream Offers
900+ Industries Connected across National & international
600+ Pre Final Year Students Placement Offers
1200+ Students placed in 2023-24 with CTC above 10 LPA.

Marquee Companies with Salaries around 60 Lakhs | Super Dream Companies with Salaries around 40 Lakhs | Dream Companies with Salaries around 10 Lakhs

128+ Startups | 100+ Accelerators - National & International | 20 crores funding for Startups | 27000 sft Incubation Space | 10000 sft Fab Lab

Skill Development
- 32 skill centers and academies on campus
- 8820 job offers from top companies in 2022-23 and 2023-24
- 15755 students attained global certifications.
- INR 60 Lakhs CTC Highest pay achievedThrough Skill based hiring in 2023

Research & Development
- 38,284 Publications.
- 88,181 Citations.
- 932 Published Patents.
- 408 Books and Book Chapters Published.
- 85.6 Crores Funded Projects.
- 26 Young Scientist Awardees.
- 20 Women Scientist Awardees.
- 7 UGC Research Awardees.
- 15 Granted Patents.
- 36 Research Centers of Excellence.

Faculty
- 12 of our faculty are among the Top 2% of the World's Top Researchers
- 1400+ Eminent Faculty
- 750+ Doctoral Professors
- 520+ Pursuing Ph.D.
- 360+ Faculty from Across the Globe
- 12+ Years of Average Experience Faculty with Industrial & Teaching Experience
- 20% Courses taught by Industry experts
- 15:1 Student-to-Faculty Ratio

Global Connect
- 92 Global Universities Partnerships
- 36 Country Students
- 362 International Research Supervisors
- 406 Internships Abroad
- 258 International Visiting Faculties Acceptance
- 812 International Students

Academics
- Fully Flexible Choice Based Credit System
- Learners' Centric Academic Environment
- Outcome Based Education (OBE)
- Design your own Degree
- Degree with Specialization
- Degree with Honor & Minors
- Option for Change of Branch
- Credits for MOOCs
- Credit Transfer
- Higher Order Teaching Pedagogies
- Blended learning
- Flipped Classroom
- Project based Learning
- Capstone Projects
- Peer Mentoring & Learning
- Lab Taken to Class

Outreach (Smart Village Program)
- 112 Adopted Villages
- 323 Gross Root Innovations
- 104 NGO'S Collaborations
- 32 Govt. Dept Collaborations
- 51 Rural Dev. Programs
- 10.12 Crores Worth of Societal Research

100 CRORES WORTH OF MERIT SCHOLARSHIPS FOR ALL REGISTERED & ELIGIBLE CANDIDATES.

DESIGN YOUR OWN DEGREE
Degree with -Specialization -Minor Program -Double Major
Dual Degree with -Semester abroad programs -Twinning Programs in International Universities (2+2 Or 3+1)

INTERNATIONAL PROGRAM FOR STUDENTS
SEMESTER ABROAD | STUDY TOURS | STUDENT EXCHANGE | INTERNSHIP ABROAD | CUSTOMIZED SUMMER INTERNSHIP

Program we offer: Engineering | Management | Agriculture | Architecture | Law | Commerce | Fine Arts | Pharmacy | Science & Humanities

SCAN TO APPLY

DIRECTOR OF ADMISSIONS: 9490361111 ADMISSIONS OPEN FOR 2024-25

ADMISSIONS HELP DESK : 9550344777 | 7997998378 | 9133925000 | 9133926000 | 9154967918 | 7997998380 | 7997998382 | 7997995708